తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన చిన్నారులు

చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

మైలార్‌దేవపల్లి, ఫిబ్రవరి 4: ఇంటి వద్ద ఆడుకుంటూ నలుగురు చిన్నారులు తప్పిపోవడంతో మైలార్‌దేవపల్లి పోలీసులు వారిని ట్రేస్ చేసి ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన ప్రకారం, మైలార్‌దేవపల్లి ఓవైసీ హిల్స్ దానమ్మ జోపిడిలో ఓ కుటుంబం నివసిస్తున్నది. వీరికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు. శనివారం రాత్రి ఇంటి వద్ద ఆడుకుంటూ తప్పిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు పిల్లల కోసం చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో మైలార్‌దేవపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు చిన్నారులు నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు సమాచారం సేకరించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకొని చిన్నారులనుఅదుపులోకి తీసుకున్నారు. అనంతరం, వారిని తల్లిదండ్రులకు అప్పగించారు.

ఎల్లమ్మ సన్నిధిలో.. డిప్యూటీ సీఎం సతీమణి

అమీర్‌పేట్, ఫిబ్రవరి 4: తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని ఆదివారం ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు అమ్మవారి శేషవస్త్రాలను అందజేసి ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆమె దేవాలయంలోని అద్దాల మండపాన్ని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని, మండప దాత బండారు సుబ్బారావును అభినందించారు. దేవాలయ ఈవో కుంట నాగరాజు, చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్ ఆమెకు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి మాజీ సభ్యుడు సింగారపు శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

సొంత భవనం సమకూరేనా?

- యూసుఫ్‌గూడ సర్కిల్‌కు పునాదుల వద్దే నిలిచిపోయిన పనులు
- నోటీసులు ఇచ్చాం : ఈఈ

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 4: కారణాలు ఏవైనప్పటికీ.. కాంట్రాక్టరు పనులు నిలిపివేయడం, ప్రభుత్వాలు మారడం, అంతా వెరసి యూసుఫ్‌గూడ మున్సిపల్ సర్కిల్‌కు సొంత కార్యాలయ భవనం సమకూరేలా లేదు. అందుకు తగినట్టుగా అడుగులు పడుతున్నట్టు కూడా కనిపించడం లేదు. యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయానికి ఎట్టకేలకు సొంత భవనం సమకూరనుందన్న ఆశలు అడియాసలుగా మారుతున్నాయి. ఒకప్పుడు వార్డుగా ఉన్న యూసుఫ్‌గూడ, సర్కిల్‌గా అవతరించి నగర పాలక సంస్థలో 19వ సర్కిల్‌గా కొనసాగుతుంది. కాగా, యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయం నేటికీ అలనాటి వార్డు ఆఫీస్‌లోనే కొనసాగుతుండగా, సొంత భవనం నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా సొంత భవనం కోసం రూ.5.95 కోట్లతో సర్కిల్ కార్యాలయం పక్కనే ఉన్న పాత సెట్విన్ కార్యాలయ స్థలంలో భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. ఏడాది క్రితం పనులు చేపట్టిన అధికారులు పునాదులు, బేస్‌మెంట్ పనులు చేపట్టి అక్కడితో పనులు నిలిపివేశారు. మరోవైపు ఎన్నికలు రావడం, ప్రభుత్వం కూడా మారడంతో పనులు అటకెక్కాయి. దీంతో ఈ భవన నిర్మాణ విషయం పట్టించుకునే వారు లేకపోవడం, గత ఆరు నెలలుగా పునాదుల వద్దే పనులు నిలిచిపోయాయి. ఈ విషయమై ఆరా తీయగా బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు పనులు నిలిపివేసినట్లు తెలిసింది.

పునాదుల వద్ద నిలిచిపోయిన జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయ భవనం

నోటీసులు ఇచ్చాము

జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయ సొంత భవన నిర్మాణం నాణ్యతా ప్రమాణాలతో చేపడుతున్నాము. పునాదుల నిర్మాణంలో ఫౌండేషన్ స్టీల్ పనులను పూర్తిచేశాము. సెల్లార్‌తో పాటు జీ ప్లస్ 2గా యూసుఫ్‌గూడ సర్కిల్ కార్యాలయ భవనం నిర్మిస్తున్నాము. కాంట్రాక్టర్ పనులు నిలిపివేయడంతో నోటీసులు జారీ చేశాము.

– ఈఈ రాజ్ కుమార్

రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు : కేంద్రమంత్రి

ఎమ్మెల్యే కాలనీలో మీట్‌అండ్‌గ్రీట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 4: ప్రధాని మోడీ నాయకత్వంలో రాబోయే రోజుల్లో అనేక విజయాలను సొంతం చేసుకోనున్నామని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎమ్మెల్యే కాలనీలో ఆదివారం 'మీట్ అండ్ గ్రీట్' పేరుతో కాలనీవాసులతో కేంద్రమంత్రి ముఖాముఖీ నిర్వహించారు. పదేళ్లలో మోడీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఆర్టికల్ 370 రద్దు, ఆయోధ్య రామ మందిరం, త్రిపుల్ తలాక్ లాంటి సమస్యల పరిష్కారానికి మోడీ ప్రభుత్వం తీసుకున్న చొరవే కారణమన్నారు. తాత్కాలిక రాజకీయ ప్రయోజనాలు కాకుండా దేశ భవిష్యత్తు కోసం అనేక నిర్ణయాలను మోడీ ప్రభుత్వం తీసుకుందని, రాబోయే రోజుల్లో వాటి ఫలితాలు దేశాన్ని అగ్రస్థానంలో నిలపనున్నాయన్నారు. నగరంలో రవీంద్ర భారతి తరహాలో తమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హైటెక్ సిటీ సమీపంలో సంగీత నాటక అకాడమీ పేరుతో దక్షిణాది రాష్ట్రానికి చెందిన భారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ప్రాంగణంలో రూ.26 కోట్లతో ఘంటసాల వెంకటేశ్వరరావు ఆడిటోరియం నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలనీ క్లబ్ అధ్యక్షుడు వైవై రెడ్డి, మాజీ అధ్యక్షుడు రాజ మహేందరెడ్డితో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

అలనాటి జ్ఞాపకాలు.. మధుర స్మృతులు

ఉత్సాహంగా 1973 పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం

హైదర్‌గూడలోని సెయింట్ పాల్స్ స్కూల్‌లో జరిగిన సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి4: ప్రతి మనిషి జీవితంలో విద్యార్థి దశ మరుపురానిది. 51 ఏళ్ల క్రితం చదువుకున్న మిత్రులంతా ఒకేచోట చేరి అలనాటి మరుపురాని మధురమైన ఘటనలు, చిలిపి చేష్టలను గుర్తు చేసుకుని ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. సెయింట్ పాల్స్ అలూమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో 1973లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థుల సమ్మేళనం ఆదివారం హైదర్ గూడలోని ఆ స్కూల్ ఆవరణంలో అత్యంత ఉత్సాహంగా జరిగింది. చిన్నారులు చేసిన పలు సాంస్కృతిక, కథక్ నృత్యాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సమ్మేళనంలో స్కూల్ ప్రిన్సిపాల్ రెవరెండ్ సుధాకర్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ మజర్ అలీ అహ్మద్, ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్, పూర్వ విద్యార్థులు సుధాకర్, డాక్టర్ చల్లా కిషోర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా రమేశ్



కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా ఎర్రగడ్డకు చెందిన ఎం.రమేశ్ నాయక్‌ను నియమించారు. ఈ మేరకు ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్య నాయక్ చేతుల మీదుగా గాంధీభవన్‌లో నియామక పత్రాన్ని ఎం.రమేశ్ నాయక్ అందుకున్నాడు. తనకు అప్పగించిన పదవికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని రమేశ్ నాయక్ పేర్కొన్నారు. – ఎర్రగడ్డ, ఫిబ్రవరి 4

యువత సన్మార్గంలో నడవాలి: మంత్రి పొన్నం

సికింద్రాబాద్ పార్లమెంట్ క్రికెట్ లీగ్ ప్రారంభం

ట్రోఫీని ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, అనిల్‌కుమార్ యాదవ్

ఖైరతాబాద్, ఫిబవరి 4: యువత సన్మార్గంలో నడవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నెక్లెస్ రోడ్‌లో జరిగింది. ఇందుకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్‌తో లీగ్ ట్రోఫీని ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ క్రికెట్ పోటీల ద్వారా యువత తమ నైపుణ్యాన్ని నిరూపించుకునేందుకు దోహదపడుతుందన్నారు. మత్తును విడనాడాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి దోహపడుతుందన్నారు. అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గం నుంచి 40 నుంచి 50 జట్లు పాల్గొంటాయని, గెలుపొందిన టీమ్‌కు రూ.2 లక్షలు, రన్నరప్‌కు రూ.లక్ష బహుమతులు అందజేస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే మాగంటికి పలు సంఘాల సన్మానం

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 4: జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాగంటి గోపీనాథ్‌ను వివిధ సంఘాలు ఆదివారం ఘనంగా సన్మానం చేశాయి. ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్‌నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. రాజీవ్‌నగర్ సంక్షేమ సంఘంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, విద్యా వికాస్, గణేష్ ఉత్సవ కమిటీ, మసీదు కమిటీ, శ్రీరామ నవమి ఉత్సవ నిర్వహణ కమిటీ, సీనియర్ సిటిజన్స్ కమిటీ, వాకింగ్ అండ్ యోగా కమిటీ, బీఆర్ఎస్ కమిటీ, డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులు, జ్యోతి రెసిడెన్సీ, భవాని శక్తి నివాసితుల కమిటీల ప్రతినిధులు ఎమ్మెల్యే మాగంటిని సన్మానించారు. గోపీనాథ్ మాట్లాడుతూ తన ఘన విజయానికి ఇక్కడున్న అన్ని సంఘాల వారు సహకరించారని పేర్కొన్నారు. ఛాతి దవాఖాన ఆవరణలో 1000 పడకల వైద్యశాల త్వరలో పూర్తవుతుందని, దీంతో పరిసర ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజీవ్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వినయ్‌సాగర్, గౌరవాధ్యక్షుడు కృష్ణశర్మ, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు భుజంగరావు, కోశాధికారి మోహన్ రావు, నసీర్, ఎం.బద్రుద్దీన్, కార్యవర్గ సభ్యులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని సన్మానించి జ్ఞాపికను బహూకరిస్తున్న రాజీవ్‌నగర్ సంక్షేమ సంఘం నేతలు

- అమృత ఎవెన్యూ నూతన కమిటీ



బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమృత ఎవెన్యూ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏ.రవి కుమార్, ఉపాధ్యక్షులుగా ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా నరసింహ బాబు, కోశాధికారిగా భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పాపయ్య యాదవ్, విజయ్, విమల్, జగదీష్, శ్రీదేవి, తేజ వికాస్, అనితా చౌదరి, లలిత, రాజు గౌడ్, సలహాదారులుగా జయకుమార్, శంకర్, ఆంజనేయులును ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి కోసం పాటుపడతామని నూతన కమిటీ సభ్యులు కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. – బండ్లగూడ, ఫిబ్రవరి 4

- ఫిల్మ్‌నగర్ బస్తీలలో అభివృద్ధి పనులపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నేత మామిడి నర్సింగ రావు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 4: జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని ఫిలింనగర్ 23 బస్తీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సంక్షేమ సంఘం నాయకులు, బస్తీల నాయకులు ఆదివారం గౌతమ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో సమావేశమయ్యారు. బీఆర్ఎస్ సీనియర్ నేత మామిడి నర్సింగ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయా బస్తీలలో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను గుర్తించి వాటిని ఎమ్మెల్యే దానం నాగేందర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునేందుకు ఈ సమావేశం నిర్వహించామని బీఆర్ఎస్ నేత మామిడి నర్సింగ రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ బస్తీల నాయకులు నగేష్, ఆకుల రాజు, ఆవుల రాజన్న, అబ్దుల్ ఘనీ, రాములు, నక్కా రాము, ఓర్సు శ్రీను పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం

భవాని(ఫైల్)

అనిరుధ్ (ఫైల్)

అనీష్ (ఫైల్)

మణికొండ, ఫిబ్రవరి 4:తల్లి తన ఇద్దరు పిల్లలతో పాటు బయటకు వెళ్లి కనిపించకుండాపోయిన ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం, మంచిరేవుల ప్రాంతానికి చెందిన టి.మలేశ్ తన భార్య భవాని(28), అనిరుధ్(6), అనీష్ (15 నెలలు)లతో కలిసి ఉంటున్నారు. ఈ నెల ఒకటో తేదీన తన ఇద్దరు పిల్లలతో కలిసి భర్తకు చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. దీంతో మల్లేశ్ భార్య, పిల్లలకు చుట్టు పక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకబు చేసినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభినవ్ సర్దార్‌కు నటసేవా దీప్తి బిరుదు

నటుడు మురళీమోహన్ చేతుల మీదుగా బిరుదును అందుకుంటున్న అభినవ్ సర్దార్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 4: జూబ్లీహిల్స్‌కు చెందిన ప్రముఖ నటుడు, సామాజిక కార్యకర్త అభినవ్ సర్దార్‌కు తేజస్విని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ నట సేవా దీప్తి బిరుదును అందించారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ నటుడు మురళీమోహన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్న అభినవ్ సర్థార్ మాట్లాడుతూ, చిన్న సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లు, సీరియల్స్‌లో మంచి పాత్రలు వస్తున్నాయని, అలాంటి పాత్రలకు న్యాయం చేయడంతో పాటు అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎస్‌బీ సుధాకర్, బీజేపీ జాతీయ నేత మురళీధర్ రావు, ఓలేటి పార్వతీశం, డా. మాడుగుల నాగఫణి శర్మ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను ధైర్యంతో జయించొచ్చు

ఆంకాలజిస్ట్ డాక్టర్ విజయ్‌కరణ్ రెడ్డి

మణికొండ, ఫిబ్రవరి 4: క్యాన్సర్‌ను ధైర్యంతో జయించొచ్చని ఆంకాలజీ నిపుణులు డాక్టర్ విజయ్‌కరణ్ రెడ్డి అన్నారు. మణికొండ పంచవటి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏరెట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ క్యాన్సర్ డే కావడంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంకాలజిస్ట్ డాక్టర్ విజయ్‌కరణ్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా 16 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ఏటా ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా జరుపుతున్నామన్నారు. క్యాన్సర్ వ్యాధి నివారణలో భాగంగా అందరూ కలిసికట్టుగా ధైర్యంగా సమస్యను ఎదుర్కోవాలని తెలియజేశారు. అందులో భాగంగా 60 మంది మహిళల కోసం అత్యాధునిక యంత్ర పరికరాలతో కూడిన మొబైల్ వాహనంలో మెమోగ్రఫీ, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ డాక్టర్ శిల్ప మాట్లాడుతూ దైనందిన జీవితంలో వ్యక్తిగత పరిశుభ్రత, 40 ఏండ్లు దాటిన ప్రతి మహిళ నిస్సంకోచంగా ముందుకు వచ్చి క్యాన్సర్ పరీక్షలు స్వచ్ఛందంగా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్లకు, సీబీఓ వెంకట్‌ని పంచవటి కాలనీ సంక్షేమం సంఘం తరపున సీతారాం ధూళిపాళ, సాగర్, రామసుబ్బారెడ్డి, పార్వతి, రాధా మాంగల్య, తదితరులు శాలువాతో సత్కరించారు.

డాక్టర్లకు సన్మానం చేస్తున్న పంచవటి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

కృష్ణ చైతన్యకు ఓయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 4: ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఎన్.కృష్ణ చైతన్య డాక్టరేట్ సాధించారు. ఎంజీఐటీ ప్రొ. సీఆర్‌కే రెడ్డి పర్యవేక్షణలో 'రియూజబుల్ కాంపొనెంట్ రిట్రీవల్ ఫ్రం ఆప్టిమైజ్డ్ రిపాజిటరీ యూజింగ్ న్యూరల్ నెట్‌వర్క్స్' అనే అంశంపై కృష్ణచైతన్య పరిశోధనా గ్రంథాన్ని సమర్పించారు. ఆ గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ అధికారులు ఆయనకు పీహెచ్‌డీని ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించారు.

ముమ్మరంగా రోడ్ల అభివృద్ధి పనులు

కమలాపురి కాలనీలో బీటీ స్థానంలో సీసీ రోడ్డు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 4: యూసుఫ్‌గూడ సర్కిల్‌లో జీహెచ్ఎంసీ అధికారులు ముమ్మరంగా రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నారు. జీహెచ్ఎంసీ 19వ సర్కిల్‌లోలో యూసుఫ్‌గూడ, రహ్మత్‌నగర్, వెంగళరావునగర్, బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో పాక్షికంగా దెబ్బతిన్న రోడ్లకు ప్యాచ్ వర్క్ పనులు చేపడుతున్న అధికారులు పూర్తిగా దెబ్బతిన్న రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు వేస్తున్నారు. ఇందులో భాగంగా యూసుఫ్‌గూడ డివిజన్ కమలాపురి కాలనీలో కొంతమేరకు దెబ్బతిన్న బీటీ రోడ్డును పూర్తిగా తొలగించి సీసీ రోడ్డును వేస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చేపడుతున్నామని జీహెచ్ ఎంసి డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు తెలిపారు. ఈ మేరకు రోడ్డు నిర్మాణ పనులను న్యాక్ ఏఈ వెంకటేష్‌తో కలిసి పరిశీలించారు.

కమలాపురి కాలనీలో బీటీ రోడ్డు తొలగింపు పనులు చేపడుతున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

ముదిరాజుల సమస్యల పరిష్కారానికి కృషి

హైదర్షా కోట్ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులు చింతల ఎట్టయ్య

బండ్లగూడ, ఫిబ్రవరి 4: ముదిరాజుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హైదర్షా కోట్ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులు చింతల ఎట్టయ్య పేర్కొన్నారు. హైదర్షా కోట్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా చింతల ఎట్టయ్యను, ఉపాధ్యక్షులుగా కాషా బాలరాజు, జనరల్ సెక్రటరీగా జొన్నాడ రవీందర్, ట్రెజరర్‌గా చింతల విజయరాజ్, సలహాదారులుగా చింతల నాగేశ్వర్ రావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ కమిటీ సభ్యులను బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అభినందించి సన్మానం చేశారు. అనంతరం, అధ్యక్షులు చింతల ఎట్టయ్య మాట్లాడుతూ ముదిరాజులు రాజకీయంగా ఎదుగాలన్నారు. వారి హక్కుల సాధనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ రావు ముదిరాజ్, కాశ సంతోష్ ముదిరాజ్, చింతల సుదర్శన్ ముదిరాజ్, పాండు ముదిరాజ్, చింతల వెంకటేష్ ముదిరాజ్, సత్యం ముదిరాజ్, బి.శ్రీనివాస్ ముదిరాజ్, మన్నె బాలకృష్ణ ముదిరాజ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ లక్ష్మణ్, రేవంత్‌రెడ్డి, కట్ట విష్ణు, బాల కుమార్ యాదవ్, జె.శ్రీనివాస్ ముదిరాజ్, జె.సత్యనారాయణ ముదిరాజ్, పి.జంగులు ముదిరాజ్, రాము ముదిరాజ్, మల్లేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

హైదర్షా కోట్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీ సభ్యులు

బ్రైడల్ సింఫోనీ ప్రదర్శన..

రానున్న పెళ్లిళ్ల సీజన్‌ను పురస్కరించుకుని జూబ్లీహిల్స్‌లోని విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో బ్రైడల్ సింఫోనీ పేరుతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. వారం రోజుల పాటు కొనసాగనున్న ప్రదర్శనలో భాగంగా పెళ్లి కూతురు ధరించే బంగారు వజ్రాభరణాలు, వజ్రాల గాజులు, జాతిరాళ్లతో పొదగబడిన నగిషీ, విక్టోరియాస్ హెరిటేజ్ ఆభరణాలు, వివిధ రకాల కలెక్షన్లను అందుబాటులో ఉంచనున్నామని నిర్వాహకులు తెలిపారు. – బంజారాహిల్స్, ఫిబ్రవరి 4

CAUTION NOTICE

The General Public is hereby informed that Sri. Bandari Shekar S/o.Bandari Yadaiah, R/o.3-29, Jukal Village & Gram Panchayat, Shamshabad Mandal, Ranga Reddy District, TS-501218, entered into an Agreement of sale on 03.03.2021, in favour of my client Sri Vijay Kumar Vennu, Aged about 42 years, Occ: Advocate, R/o: H.No.4-107, Peddashapur Shamshabad Mandal, Ranga Reddy District, for sale/alienation of his property i.e., **All that Agricultural land in Survey 45/ఆ/2 admeasuring Ac.0.14 ½ Gts., and Agricultural Land in survey No: 45/ఆ/4 admeasuring Ac.0.07 Gts Total admeasuring Ac.0.21 ½ Gts.,) situated at Jukal Village and Gram Panchayat, Shamshabad Mandal, Ranga Reddy District,** and received more than the entire sale consideration amount from my client and drag on in executing and registering the said property in favour of my client, in the result my client taking legal steps against him. The general public is hereby warned and cautioned not to enter in to any Deed or Document/s which includes Agreement of Sale etc. or not to deal with the said Sri Bandari Shekar S/o Bandari Yadaiah, or any person/s claiming through him, for purchase or in any transaction in respect of above property or any part thereof. Inspite of this Caution Notice, if any person/s is/are enter into any Deed or Document or Agreement of sale with the said Sri. Bandari Shekar, or with any person/s claiming through the said Sri. Bandari Shekar in respect of above property or any part thereof, he/she/they will be doing so at their own risk as to all costs and consequences arising there from.

Sd/- **B.SAVITHRI**
ADVOCATE
Address: Flat no: 101, H.No: 9-1-91/92, Sri Ragav Apartment, S.D.Road, Secunderabad-03, Ph: 8519896146

IN THE COURT OF THE HON'BLE IX ADDL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
OS.NO. 453 OF 2023

BETWEEN:
Aisha Talat
Rep By GPA Holder Mohammed Arshad Khan
.... Plaintiff
And
Indica Homes Pvt Ltd And Others
.... Defendants

To
1. Kaluva Sudhakar Reddy S/o K. Raghuma Reddy Aged 63 years, Occ: Business, R/o Flat No. 502, 5th Floor, Gokul Apartments, Ashok Nagar, Hyderabad.
2.Athammakuri Aparna W/o A. Gopal Aged 46 years, Occ: House Wife, R/o H.No. 6-8-102, Kattedhan, Near Swapna Theatre, Rajendra Nagar Mandal, Hyderabad.
.... Defendants No.5 & 6

The Plaintiff has filed the above Suit for Declaration Title And Declaration Of Documents and Judgement & Decree And Order As Null & Void And Not Binding Upon The Plaintiff against you and the said matter is posted to 28.02.2024 for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //

Sd/- S. NAGESH REDDY, ADVOCATE
Flat No. 101 & 102, #6-3-663/7/6 Jaffar Ali Bagh, Somajiguda, Hyderabad- 500 082.